క్లుప్తంగా

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీఓకు వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

తాండూరు రూరల్: గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దేముల్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ రతన్‌సింగ్‌కు కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...నాలుగు నెలల నుంచి కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

పూడూరు: స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జి బూనేటి మారుతికిరణ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సోమన్‌గుర్తి గేటు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సుధాకర్ మెడికల్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం పోటీ పడుతూ స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, జాజుల అనీల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నస్కల్ వెంకటయ్య, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు, బీజేపీ యువ నాయకులు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్



క్రీడాకారులతో అశోక్‌కుమార్

పరిగి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ ముకుందఅశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు ప్రతిఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించి కీర్తి గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు వెంకటేశ్, తాహేర్, రవికుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బెయిల్ హర్షణీయం

బొంరాస్‌పేట: లగచర్ల ఘటనలో రాజకీయ కుట్రతో జైలు పాలైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ఎట్టకేలకు బెయిల్ లభించడం హర్షణీయమని టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్, పార్టీ మండల లీగల్ సెల్ నాయకుడు నర్సింగ్‌నాయక్ పేర్కొన్నారు. 36 రోజులు జెయిల్‌లో ఉన్న తనకు బెయిల్ దొరకడం న్యాయబద్ధమన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే చెల్లించాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న రవికుమార్

అనంతగిరి: నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజురియింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఉన్నత చదువులకు ఇబ్బందులుగా మారుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బహుమతుల ప్రదానం

అనంతగిరి: వికారాబాద్‌లోని శివారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్ మాట్లాడారు. ప్రతీఒక్కరు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



ఆకు కూరలతో ఆరోగ్యం

తాండూరు: ప్రస్తుత చలి కాలంలో వృద్ధులు శరీరానికి వేడినిచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలి. విటమిన్ డీని అందించే చేపలు, పండ్లు, బెల్లం, ఆకు కూరలు, సూప్స్ తీసుకుంటే మంచిది. చిన్న పిల్లలకు విటమిన్ సీ ఉండే పండ్లు, ఎక్కువగా ఇవ్వాలి. క్యారెట్, ఆలు, వెల్లుల్లి, పండ్లు, పాలకూర, మెంతికూర, తోటకూర లాంటి ఆకు కూరలను తినిపిస్తే మరీ మంచిది. ప్రతీరోజు గోరు వెచ్చని నీరు తాగాలి. పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. నిల్వ ఉంచిన వంటకాలు తినడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

– సమీనాబేగం, న్యూట్రీషియన్, ఎంసీహెచ్, తాండూరు



అభివృద్ధికి నోచుకోని లింకురోడ్లు

- రోడ్లు వేస్తే తగ్గనున్న దూరభారం
- ఏళ్లు గడుస్తున్నా నిధుల మంజూరుకు మోక్షంమేది?
- పట్టించుకోని అధికారులు



ఈర్లపల్లి–గోకఫసల్‌వాద్ మధ్య ఉన్న మట్టిరోడ్డు

దౌల్తాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన లింకురోడ్లు అభివృద్ధికి నోచుకోవడంలేదు. గ్రామాల మధ్య దూరభారం తగ్గించడానికి ప్రారంభించిన రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. గతంలో గ్రామానికి, గ్రామానికి మధ్య అంతర్గత రోడ్లను ఏర్పాటు చేశారు. రోడ్ల అభివృద్ధి జరగకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల పలు రోడ్లను అభివృద్ధి చేసినప్పటికీ ఇంకా చేయాల్సిన పనులు పెండింగ్‌లోనే ఎక్కువగా ఉన్నాయి.

ఇవీ లింక్ రోడ్లు..

- ఈర్లపల్లి–గోకఫసల్‌వాద్ గ్రామాల మధ్య దౌల్తాబాద్ మీదుగా సుమారు 13కిలో మీటర్లు ఉంటుంది. పొలాల గుండా వేసిన రోడ్డు కేవలం 5కిలో మీటర్ దూరం ఉంటుంది. దీనిని తారు రోడ్డుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.
- ఊరగుంట–ఇండాపూర్ మధ్య రోడ్డును తారు రోడ్డుగా మారిస్తే సుమారు 8 కిలోమీటర్ల దూరభారం తగ్గుతుంది.
- బిచ్చాల–అంతారం రోడ్డును బాగు చేసి తారు రోడ్డుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.
- సురాయిపల్లి–ఊరగుంట రోడ్డు మధ్య బ్రిడ్జి నిర్మించి బీటీ రోడ్డుగా మార్చాలని కోరుతున్నారు.
- బండివాడ–తిమ్మారెడ్డిపల్లి గ్రామాల మధ్య రోడ్డును తారురోడ్డుగా మారిస్తే దూరభారం తగ్గుతుందని స్థానికులు చెబుతున్నారు.
- దౌల్తాబాద్ నుంచి కౌడీడ్ గ్రామం వరకు, లింగయ్యబావి నుంచి ఉన్న రోడ్డును తారురోడ్డుగా చేస్తే దూరభారం 3కిలో మీటర్లు తగ్గుతుంది.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్



ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల: రైతుల సంక్షేమమే ధ్యేయమని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతాంగ అభ్యున్నతే లక్ష్యంగా అందరితో కలిసి ముందుకుసాగుతానని పేర్కొన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో కుల్కచర్ల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిచేసేందుకు నిర్విరామంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ మైపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు రాంచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య, జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, ఆనందం, అంజిలయ్య, గోవర్ధన్ రెడ్డి, బచ్చిరెడ్డి, ఘనపూర్ శ్రీనివాస్, భాను, తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్: నియోజకవర్గంలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడారు. ఓటు వేయడం, వేయించడం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఓటు హక్కుపై గ్రామాల్లో ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు నందారం ప్రశాంత్, రమేశ్‌బాబు, ఆసీఫ్‌ఖాన్, గుల్షన్, సిరుసని శ్యాంసుందర్, వెంకటయ్య గౌడ్, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సాగు చేసిన పంటల నమోదు చేయించాలి

ఏడీఏ శంకర్ రాథోడ్



గౌరారంలో పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ శంకర్ రాథోడ్

దుద్యాల్: రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేయించాలని కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరారంలో రైతుల పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట విత్తే సమయంలో గ్రామాల్లోని వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు సంబంధించిన పొలాల్లో వేసిన పంటను నమోదు చేయాలన్నారు. రైతులు పంటను అమ్మేందుకు వెళ్లినప్పుడు తమ సర్వే నంబర్‌లో ఏ పంట వేశారోనని పరిశీలించిన అనంతరం ఆ పంట కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో రైతులు ఎవరు కూడా నిర్లక్ష్యంగా నమోదు చేయించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భావన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు మద్దతు

ధారూరు: వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు బుధవారం ధారూరు పీఆర్టీయూ సంఘం మద్దతు తెలిపింది. సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమ బద్ధీకరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం వారు ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘానికి రూ. 11వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సంఘానికి ఆర్థిక సహాయం అందిస్తున్న మండల పీఆర్టీయూ నేతలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు ఘనపురం వెంకటయ్య



బూత్ కమిటీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న నేతలు

కుల్కచర్ల: స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు ఘనపురం వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో బూత్ కమిటీలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయభావంతో పనిచేసే కార్యకర్తలు ఒక్క బీజేపీలో మాత్రమే ఉంటారని, ఎలాంటి స్వార్థం లేకుండ పార్టీ అభ్యున్నతికి, దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. అనంతరం సమావేశంలో బూత్ కమిటీ అధ్యక్షుడు డి అంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇళ్ల లబ్ధిదారుల సర్వే



దుద్యాల్: వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి

దుద్యాల్: మండలంలో హస్నాబాద్, దుద్యాల్, హకీంపేట్, పోలేపల్లి, కుదురుమల్ల, సంగాయిపల్లి, చిలుముల్ మైల్వార్, హంసంపల్లి, పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. పంచాయతీ కార్యదర్శులు ప్రజాపాలన దరఖాస్తులోని వివరాల ఆధారంగా ఇంటింటికి తిరుగుతూ ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తున్నారు.

యాలాల: మండలంలోని ముద్దాయిపేటలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే బుధవారం చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వాసిద్ ఖాన్, దేవగారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: అర్హులైన నిరుపేద కుటుంబాలకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు డీసీసీ కార్యదర్శి నర్సింలు యాదవ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శి ఫక్రొజీ ప్రారంభించారు. ప్రజాపాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న యజమాని వద్దకు వెళ్లి యాప్‌లో వివరాలను నమోదు చేశారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ ఇంటింటికి వెళ్లి అర్హులైన పేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హజ్మద్ పాషా, బి.శ్రీనివాస్, హరిశ్, శాంతప్ప, ఎల్లప్ప పాల్గొన్నారు.

బొంరాస్‌పేటలో..

బొంరాస్‌పేట: అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేస్తామని తహసీల్దారు పద్మావతి అన్నారు. బుధవారం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను మండల పరిధిలోని రేగడిమైలారం తదితర గ్రామాల్లో తహసీల్దారుతోపాటు ఎంపీడీఓ వెంకన్నగౌడ్, ఎంపీఓ మహేశ్‌కుమార్ తదితరులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు దాసరి చంద్రప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి గుండప్ప, కోటగారి అంతమ్మ, బంటు శేఖర్‌లు పాల్గొన్నారు.

పూడూరులో..

పూడూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలనలో గ్రామాల్లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించారు. మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి, దేవనోనిగుడలో గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు దారుల ఇంటింటికి తిరిగి పరిశీలించారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



తాండూరు: పడిపూజలో స్వామి వారి విగ్రహానికి అభిషేకం చేస్తున్న పైలెట్ రోహిత్‌రెడ్డి

తాండూరు: తాండూరు పట్టణంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన పడిపూజకు 500 మందికి పైగా మాలధారణ స్వాములు హాజరై భక్తిశ్రద్ధతో భజన చేశారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, సతీమణి ఆర్తిరెడ్డి, తల్లిదండ్రులు ప్రమోదినిదేవి, విఠల్‌రెడ్డి దంపతులు పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం, పుష్పార్చన, మహామంగళ హారతి, పడిపూజ నిర్వహించడంతో పాటు పల్లకీలో ఊరేగించారు. ఈ పడిపూజకు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపనర్సింహులు, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు సునితసంపత్, విశ్వనాథ్‌గౌడ్, కౌన్సిలర్లు రామకృష్ణ, డాక్టర్ సంపత్‌కుమార్, శ్రీనివాసచారి, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

కుల్కచర్ల: మైసగిరికొండపై వెలిసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు, భక్తులు భారీగా విచ్చేసి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గురుస్వామి, వెంకట్రామిరెడ్డి, ఈశ్వరయ్యగురుస్వామి, సతీశ్ గురుస్వామి, స్వాములు శివకుమార్, శ్రీనివాస్, చందు, గణేశ్, రాములు, అంజి, వెంకటయ్య, ప్రేంకుమార్, కేశవులు, సాయికుమార్, పాల్గొన్నారు.

కొడంగల్: పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో మాలధారులకు గురుస్వామి ఉమాపతి గౌడ్ ఇరుముడి కట్టారు. అనంతరం భిక్ష పూర్తి చేసుకొని కొడంగల్ నుంచి అయ్యప్ప స్వాములు శబరికి వెళ్లారు. గురుస్వామి తలారీ గోపాల్ ఆధ్వర్యంలో 18 మంది స్వాములు మండలం పాటు నిష్టతో దీక్ష పూర్తి చేశారు. పట్టణానికి చెందిన ఏపీ పృథ్విరాజ్ స్వాములకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బుక్క విజయకుమార్, మధు, రాజు పాల్గొన్నారు.

పౌష్టికాహారం వడ్డించాలి



కుల్కచర్ల: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ

తాండూరు: వసతిగృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను కమిషనర్ సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని తెలుసుకునేందుకు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఇళ్లకు వెళ్లిన పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కమిషనర్ వార్డెన్‌కు సూచించారు. ఆశ్రమ పాఠశాలలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు వస్తే తనకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి కమిషనర్ భోజనం చేశారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: భోజన విషయంలో ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తాండూరు మండల తహసీల్దార్ కేతావత్ తారాసింగ్ పేర్కొన్నారు. తాండూరు మండలంలోని గోనూర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని బియ్యం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా? లేదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: నాణ్యమైన భోజనాన్ని అందించడంలో రాజీపడొద్దని కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు మానస, తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని ఇన్‌చార్జి తహసీల్దార్ దానయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని బెన్నూరు, విశ్వనాథ్‌పూర్, కమాల్‌పూర్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన ఏర్పాట్ల సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వేణు, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బియ్యం పరిశీలించిన డీటీ

ధారూరు: ధారూరు మండల పరిధిలోని నాగసమందర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన పాఠశాలలో నిల్వ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. బియ్యంలో పురుగులు ఉంటే అన్నం వండొద్దని, వెంటనే వెనక్కి పంపించాలని ఆయన హెచ్‌ఎంకు సూచించారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: నిబంధనల ప్రకారం వంటశాల గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి సదానందం పేర్కొన్నారు. మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యంలో పురుగులు ఉన్నట్లయితే వెంటనే తిరిగి పంపించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ మల్లేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి విజయరామారావ్, తహసీల్దార్ కిషన్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలో చెట్టుపల్లి తండాలోని కస్తూర్బాగాంధీ గిరిజన బాలికల విద్యాలయంలో తహసీల్దార్ కిషన్, గౌరారం పాఠశాలలో ఎంఈవో విజయరామారావ్‌లు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. చిలుముల మైల్వార్ పాఠశాలలో ఉప తహసీల్దార్ వీరేశ్ బాబు, ఆర్ఐ రవి కిషోర్‌లు భోజన నాణ్యతను పరిశీలించారు.



ధారూరు: నాగసమందర్ ఉన్నత పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న డీటీ విజయేందర్



యాలాల: విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న తహసీల్దార్ దానయ్య

బంట్వారం: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ప్రత్యేక అధికారి అశోక్ అన్నారు. కోట్‌పల్లి కేజీబీవీ హాస్టల్‌ను ఆయన సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. కిచెన్ షెడ్, వంట సరుకులు, కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ డానియల్, ఎంఈఓ చంద్రప్ప, హెచ్‌ఎం శారద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమ: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ప్రైవేటుకు దీటుగా విద్య బోధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఈఓ వెంకట్ సూచించారు. దోమ అనుబంధ గ్రామమైన ఉదన్‌రావుపల్లి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పూడూరులో..

పూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, రుచికరమైన భోజనం అందించాలని పూడూరు తహసీల్దార్ భరత్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణలో తప్పనిసరిగా నాణ్యతను పాటించాలని సూచించారు.

మర్పల్లి: గురుకుల పాఠశాలల్లో, వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని మర్పల్లి తహసీల్దార్ మునిరొద్దీన్ ప్రత్యేకాధికారి సునితకు వంట ఏజెన్సీకి ఆదేశించాడు. మండల కేంద్రంలోని కస్తూర్బాబాలికల వసతి గృహంలో ఎంపీడీఓ రాజ్‌మల్లయ్య, ఎంఈఓ అంజిలయ్యతో కలిసి మునిరొద్దీన్ ఆకస్మిక తనఖీ చేసి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, ఏపీఎం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.